భారీవర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈనెల 10 నుండి 19వరకు భారీవర్షాలకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్అన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వరద ప్రవాహం సమయంలో నదులు, కాలువలు, చెరువులు తదితర జలవనరులలో దిగుటకు, దాటుటకు ప్రయత్నించరాదని ఆయన ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు తగు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. భారీ వర్షాలు కారణంగా తాగు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే ఆసుపత్రుల అత్యవసర విభాగాల్లో వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుతకు సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ప్రసవ తేదీల దగ్గరలో ఉన్న గర్భిణీలకు ముందుగా ఆసుపత్రులు, గర్భిణీల వసతి గృహాలకు తరలించాలని ఆయన సూచించారు. పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన సూచించారు. వి ఆర్ ఓ లు ప్రధాన కేంద్రాల్లో ఉండి పరిస్తితులకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన ఆదేశించారు.

కన్వెన్షన్ హాల్, చుట్టుపక్కల స్థలాలను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -పార్వతీపురం: సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులను పొందిన విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు, నగదు పురస్కారాలు చేయడానికి, వారితో ముఖాముఖి మాట్లాడడానికి పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న నేపథ్యంలో శనివారం నాడు సమావేశం జరిగే ప్రైవేట్ కన్వెన్షన్ హాల్, చుట్టుప్రక్కల ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లపై సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురానతో చర్చించారు. వారితోపాటు గ్రామీణ సిఐ గోవిందరావు, పట్టణ ఎస్ఐ జగదీష్ నాయుడు, గ్రామీణ ఎస్ఐ సంతోషి కుమారిలు పాల్గొన్నారు.

బహిరంగసభ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -పార్వతీపురం/ పార్వతీపురం రూరల్: ఈనెల 9న సోమవారం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న నేపథ్యంలో బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని, హెలిఫాడ్ స్థలాన్నిజిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి పరిశీలించారు. వెంకంపేటబిచినబొండపల్లి గ్రామాల మధ్య ఖాళీస్థలంలో సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురానతో కలిసి వెళ్ళి పరిశీలించి ఏర్పాట్లను చూసి, బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. మంత్రి నారా లోకేష్ అంతర్గత టీం సభ్యులు రవితో భద్రతాపరమైన అంశాలు, బందోబస్తు గూర్చి వివరించారు. పార్వతీపురం నియోజకవర్గ టిడిపి అంతర్గత సమావేశం ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని లోకేష్ టీం సభ్యులు రవి జిల్లా ఎస్పీకి వివరించారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాల్సిన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి హోదాలో పార్వతీపురం నియోజకవర్గం టిడిపి క్యాడర్ తో సమావేశం, విద్యాశాఖ మంత్రిగా అధికార సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపైను, మంత్రి పర్యటన విజయవంతం జరిగేలా సూచనలు చేశారు. వారితో పాటు గ్రామీణ సిఐ గోవిందరావు, పట్టణ ఎస్ఐ జగదీష్ నాయుడు, గ్రామీణ ఎస్ఐ సంతోషి కుమారిలు పాల్గొన్నారు. జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణిను ఎస్పీ మాధవ్ రెడ్డి, సబ్ డివిజన్ ఏ ఎస్పీ అంకిత సురానలు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో సోమవారం మంత్రి లోకేష్ పర్యటన బందోబస్తు, భద్రతఏర్పాట్లపై చర్చించారు.

సచివాలయాల్లో ఆన్ లైన్ సేవలు బంద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ నెల 10వ తేదీ మంగళవారంరాత్రి వరకు అన్ని రకాల ఆన్లైన్ సర్వీసులు నిలిచిపోనున్నట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తెలిపిందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏపీ సేవ పోర్టల్ మైక్రోసాఫ్ట్ క్లౌడ్ నుంచి రాష్ట్ర డేటా సెంటర్ కు తరలిస్తున్న కారణంగా ఈ అంతరాయం కలగనున్నట్టు ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ తెలిపారన్నారు.మీ సేవా కేంద్రాల్లో సైతం కొన్ని రకాల సేవలు నిలిచిపోతాయని వివరించారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం, సమగ్ర ధ్రువీ కరణ పత్రం, భూమి మ్యుటేషన్లు, రేషన్ కార్డు ఇళ్ల స్థలాల పట్టాల దరఖాస్తులు వంటివి,వృద్ధాప్య ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రం, రెవెన్యూ, వాటర్ ట్యాక్స్, పట్టణ పరిపాలన సంబంధిత సేవలు, మత్స్యశాఖ సేవలు మీ-సేవలో సైతం అందుబాటులో ఉండవని ప్రజలు ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలన్నారు.

=ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలను సీజ్ చేయాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్

విశాలాంధ్ర-బెలగాం: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేయవలసిన విద్యాశాఖ అధికారులే పూర్తిగా బాధ్యతా రహితంగా ఉన్నారని బహిరంగంగా పుస్తకాలు వేల రూపాయలలో అమ్ముతున్నా చర్యలు ఏవని ఆయన ప్రశ్నించారు?. ఇది అధికారుల వైఫల్యమా లేక ప్రభుత్వ వైఫల్యమో అర్థం కావడం లేదన్నారు. పార్వతీపురం వైకెఎం కాలనీలోని ఒక రూం లో శ్రీకృష్ణ స్కూల్, భాస్కర్ స్కూల్ పుస్తకాలు బహిరంగంగా అమ్మకాన్ని ఎఐఎస్ఎఫ్ నాయకులు అడ్డుకొని ఈ సమాచారం విద్యాశాఖ అధికారికి ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందన కనిపించలేదన్నారు. పుస్తకాలను వేలాది రూపాయల్లో వ్యాపారం చేస్తున్న వాటిని తక్షణమే సీజ్ చేయాలని ఆయన కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు దుర్గ, వికాస్, చరణ్, భూషణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఎస్జిటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర -సీతానగరం: ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ హామీ మేరకు మాన్యువల్ కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా బదిలీలు చేపట్టాలని సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చల సమయంలో మాన్యువల్ కౌన్సిలింగ్ జరుపుతామని హామీ ఇచ్చి ఇప్పుడు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరుపుతామని ప్రకటిం చడంతో దానిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి మండల విద్యాశాఖ అధికారి సూరి దేముడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయ ప్రతినిధులు ప్రభుత్వం చేపట్టిన వెబ్కౌన్సిలింగ్ను పూర్తిగా వ్యతిరేకి స్తున్నామని మాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ ప్రయత్నాలను మానుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన లో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ప్రసాదరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు పి.సత్యనారాయణ, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యంనాయుడు పిఆర్టియు అధ్యక్షులు సిహెచ్. ఈశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లకు మోక్షమెప్పుడు?

ఎనిమిదేళ్లు అవుతున్నా లబ్ధిదారులకు అందని గృహాలు

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: టిడ్కో ఇళ్లకు మోక్షం ఎప్పుడని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతిపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీశంకరరావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది ఏళ్లుగా టిడ్కో ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నిరాశే మిగిలిందన్నారు. టిడ్కో గృహాల వైసిపి, కూటమి ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సాధ్యమన్నారు. 2017లో అధికారంలో ఉన్న టిడిపి ప్రవేశపెట్టిన టిడ్కో గృహాలు ఇప్పటివరకు లబ్ధిదారులకు అందుకుపోవడం అన్యాయం అన్నారు. అప్పటి టిడిపి, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి, ఇప్పటి కూటమి పాలకులు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశ తో ఉన్న పార్వతీపురం, సాలూరు పట్టణాలకు చెందిన టిడ్కో లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరలేదన్నారు. పార్వతీపురానికి 1104, సాలూరు కు 1440 టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. వాటికోసం లబ్ధిదారుల నుండి కొంత మొత్తం డీడీలు రూపంలో లబ్ధిదారుని వాటా కూడా వసూలు చేసినట్లు తమకు తెలిసిందన్నారు . మంజూరు చేసిన ఇళ్లలో కొన్ని రద్దు చేశారన్నారు. రద్దు చేసిన వారికి ఇప్పటివరకు డీడీలు చెల్లించలేదన్నారు. దీంతో వారు కూడా ఇల్లు కోసం ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. అలాగే పార్వతీపురంలోని టిడ్కో గృహాల నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. డ్రైన్లు, రక్షణ గోడలు, పైప్ లైన్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. సాలూరులో గృహాల సముదాయం నిర్లక్ష్యానికి గురైందన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు తగు సమాధానమిచ్చే వారు కరువయ్యారన్నారు. తక్షణమే టిడ్కో గృహాలు విషయమై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

వెబ్ కౌన్సెలింగ్ వద్దంటూ ఉపాధ్యాయుల మెరుపు ధర్నా

విశాలాంధ్ర-పార్వతీపురం: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే నిర్వహించాలనిపార్వతీపురం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు శనివారం మెరుపు ధర్నాకు దిగారు. ఉపాధ్యాయులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలలో విద్యాశాఖ అధికారులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ కాకుండా మాన్యువల్ పద్ధతిలోనే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీనిచ్చారని, కానీ ఆ హామీని తుంగలోతొక్కి మళ్లీ వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించడానికి సన్నాహాలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బదిలీలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రధానంగా మాన్యువల్ కౌన్సెలింగ్ కోసం సంఘాలన్నీ పట్టుపడితే అధికారులు అంగీకరించారని గుర్తుచేశారు. తమ ఉద్యమానికి అధికారులే కారణమని చెప్పారు. తక్షణమే అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ఉపాధ్యాయులు ముట్టడిస్తారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సోమవారం పార్వతీపురం వస్తున్న మంత్రి లోకేశ్‌కు నిరసన తెలియజేస్తామన్నారు. ఉపాధ్యాయ నాయకులు విజయ్ కుమార్, ఎం.బాలకృష్ణారావు, కూర్మినాయుడు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నాలుగు రోజుల పాటు

బస్సులు బంద్

ఆర్టీసి అధికారులు



విశాలాంధ్ర -సీలేరు: నేటి (ఆదివారం 8వ తేదీ) నుండి జూన్ 10వ తేదీ వరకు 4 రోజుల పాటు మావోయిస్టు బంద్ నేపథ్యం లో ముందస్తు చర్యలో భాగంగా సీలేరు మీదుగా నడిచే అన్ని బస్ సర్వీస్ రద్దు చేయడం జరిగిందని ఆర్టీసి అధికారులు తెలిపోరు. జూన్ 11 నుండి వెంటనే రద్దు చేసిన బస్సులు పునరుద్ధరణ చేయబడు నన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని చెప్పారు.

100 కేజీల గంజాయి పట్టివేత

పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు

విశాలాంధ్ర -మోతుగూడెం: ఉన్నత అధికారుల ఆదేశాలతో శుక్రవారం మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా 100 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా మీడియా సమావేశంలో తెలియజేశారు. ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న తూలుకొండ (చింతూరు మండలం) గ్రామానికి చెందిన కరణం రామాంజనేయులు, ఆరెల్ల బుజ్జి ప్రయాణిస్తున్న మారుతి స్విఫ్ట్ కార్ తనిఖీచేయగా 100 కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కోవాసి తాతారావు వద్ద నుంచి కొనుగోలుచేసి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు తీసు కెళ్తుండగా పట్టుకున్నామని తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్పి పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు కటినంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గంజాయి రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గంజాయి రవాణా, వాడకం, సాగు, నిల్వ చట్ట విరుద్ధమైనవి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ. దుర్గాప్రసాద్, మోతుగూడెం ఎస్సై ఎస్.కె సాదిక్,చింతూరు ఎస్సై పి. రమేష్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఏటా డిఎస్సీ కన్నా... ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి మిన్నా!

వైసీపీ అల్లూరి జిల్లా కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు

విశాలాంధ్ర -కొయ్యూరు: ప్రతి ఏడాది డీఎస్సీ అనిరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం మంచిదే అయిన ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి సంగతి ఏంటని వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు ప్రశ్నించారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో సూరిబాబు మాట్లాడుతూ గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆయన కోరారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందేందుకు తక్షణమే జీవో నెంబర్ త్రీ ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రమంతా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసిన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించలేదు తెలపాలన్నారు. ఏజెన్సీప్రాంతంలో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయలేదని ఉద్దేశంతో గిరిజనులను చిన్నచూపు చూస్తుందన్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వము లో పేద మధ్యతరగతికి అనేక సంక్షేమ ఫలాలు పార్టీలు మతాలు కులం చూడకుండా అందరూ సమానత్వ భావనతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటింటా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేస్తామని ప్రజా వేదిక మాట్లాడిన కూటమి ప్రభుత్వం పెద్దలు నేటి వరకు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి సంక్షేమాన్ని ఇంటిముందుకే పంపిస్తే మూలనున్న ముసలమ్మ అయినా బటన్ నొక్కుతుందని ఆనాడు అన్నారని ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో బటన్ నొక్కడానికి ఎందుకు భయమేస్తుందని ప్రశ్నించారు. ఎన్నికలు హామీల్లో భాగంగా బటన్ నొక్కాలి కదా అని అన్నారు. బటన్ నొక్కేటందుకు నాయకులకు కాళీ లేదా లేక నాయకులు జేబుల్లోకి సొమ్ము పోతున్నాయా అని విమర్శించారు. సంక్షేమ పథకాలు అందించక పోయిన వెరిఫికేషన్ చేయడం మాత్రం ముమ్మరంగా సాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అర్ అర్హత ఉన్న వారికి మాత్రమే సంక్షేమం అందించడం జరిగిందని ఇప్పుడు కొత్తగా చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన అన్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే ప్రజా సంక్షేమాన్ని అమలు చేయాలని లేకుంటే వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఎంతటి పోరాటానికైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పొంచివున్న ప్రమాదం...

వ్రేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం

వర్షం పడితే షాక్ తగులుతుందన్న భయాందోళన

పదేపదే ఫిర్యాదులు చేసినా పట్టించుకోని విద్యుత్ శాఖ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రం దుంబ్రిగుడ గ్రామంలో మండ్యాగురు. బాలరాజు అనే గిరిజనుడు నివాస గృహం గోడకు విద్యుత్ స్తంభం కాస్త అంటుకొని ఉండటం వల్ల విద్యుత్ తీగలు దగ్గరగా ఉండటం వల్ల వర్షం కురిసినప్పుడు ఎక్కడ ముట్టుకున్న కరెంటు షాక్ తగులుతుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నివాస గృహం ముంగిట విద్యుత్ స్తంభం గోడకు కాస్త అంటుకోవడం వల్ల విద్యుత్ వైర్లు కూడా దగ్గర ఉన్నాయని దీంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని బాధితుడు చెప్పారు. వర్షం కురిసినప్పుడు విద్యుత్ స్తంభం ఎర్త్ అవడం వల్ల నివాసగృహం లోపల, బయట ఎక్కడ ముట్టుకున్న కరెంటు షాక్ తగులుతుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులంతా అటు ఇటు ఇంట్లో కూడా తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, నిత్యం ఇంట్లో పిల్లలు తిరుగుతున్నారని ఏ సమయంలో ఏం జరుగుతుందో ఊహించలేని పరిస్థితి ఏర్పడిందని రోజురోజు కుటుంబ సభ్యులంతా భయాందోళనతో గురవుతున్నామని, విద్యుత్ స్తంభాన్ని వేరే ప్రదేశంలో మార్చాలని పదేపదే విద్యుత్ శాఖకు ఫిర్యాదులు చేసిన, విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని వేరే ప్రదేశంలో అమర్చాలని కోరారు.

పి.మాకవరం ఆశ్రమ పాఠశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ఇంచార్జ్ హెచ్ఎం 'జి జె ఎమ్ గోల్డ్'

విశాలాంధ్ర -కొయ్యూరు: మండలంలో వి.మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో వివిధ తరగతిలో ఖాళీగా వున్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జిజెఎం గోల్డ్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ బాలికల ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి లో 10 సీట్లు నాలుగో తరగతిలో 10 సీట్లు 3వ తరగతిలో 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలలో జాయిన్ అయ్యేందుకు ఆసక్తిగల బాలికలు తమ సర్టిఫికెట్స్ తీసుకొని పాఠశాలలో సంప్రదించాలని జిజెఎం గోల్డ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పర్వదినం బక్రీద్

ఘనంగా ఈద్ -ఉల్ -అదా 'బక్రీద్'

విశాలాంధ్ర-చింతపల్లి: త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పర్వదినం "బక్రీద్" దీనినే ఈద్-ఉల్-ఆదా అని కూడా సంబోధిస్తారు. ప్రవక్త ఇబ్రహీం కు లేకలేక మగ బిడ్డ జన్మిస్తాడు. అల్లా పట్ల ఎంతో భక్తి గల ప్రవక్త ఇబ్రహీంకు ఆ బిడ్డ అంటే అమితమైన ప్రేమ. ఈ క్రమంలో ఇబ్రహీం అల్లా నుంచి తనకు అత్యంత ఇష్టమైన బిడ్డను తన మార్గంలో ఖుర్బానీ ఇవ్వాలని కల రావడంతో ఆ విషయాన్ని కుమారుడైన ఇస్మాయిల్ కు చెప్పగా కుమారుడు అందుకు సుముఖత వ్యక్త పరచిన సందర్భంగా ఇబ్రహీం అల్లాహ్ పట్ల భక్తితో తన కొడుకును బలి ఇవ్వడానికి మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం సంసిద్ధుడై. తన ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్ ను అల్లాహ్ మార్గంలో బలి ఇచ్చేందుకు సిద్ధపడటంతో ఇబ్రహీం, ఇస్మాయిల్ ల యొక్క భక్తిని మెచ్చిన అల్లా బలిపీఠం పై నుంచి ఇస్మాయిల్ ను తప్పించి ఆ స్థానంలో మేకను బలి ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లిమ్ లు నిర్వహించుకునే పర్వదినం బక్రీద్. దీనినే ఈద్-ఉల్ - అదా అని అంటారు. త్యాగ నిరతికి గుర్తుగా ముస్లింలు ప్రతీ ఏటా జిల్ హజ్ నెల మొదటి పదవ రోజు ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. అందులో భాగంగా శనివారం స్థానిక మజీద్ ఈ క్యూబా లో మత గురువు (ఇమామ్) షహీద్ ముస్లింల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టత ను వివరించారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని మత సామరస్యాన్ని చాటుకున్నారు. అదేక్రమంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు ముస్లింలు ఖుర్బానీ ఇచ్చి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, కమిటీ సభ్యులతో పాటు చింతపల్లి పరిసర గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వి. ఆర్.పురం. అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల సీతంపేట గ్రామంలో ఈనెల 6 న ఉదయం 10:30 గంటలకు ముత్యాల సుందర్ రాములు, ముత్యాల రమేష్ బాబు అను వారి రెండు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి ఇండ్లు కాలిపోవడం వలన ఆ రెండు కుటుంబాల వారికి సంబంధించి సుమారు ఐదు లక్షల రూపాయలు నష్టం వాటిల్లడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న ఆ రెండు కుటుంబాలకు శనివారం తెలుగు దేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కుటుంబానికి 8000 వేలు నగదు చొప్పున రెండు కుటుంబాలకు కలిపి 16000 వేల రూపాయలు, బట్టలు ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ రెండు కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం చేయాలని వి ఆర్ పురం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ కోరడమైంది. కార్యక్రమంలో అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామరావు, ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, అరకు పార్లమెంటు రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య, అరకు పార్లమెంట్ ఎస్ టి సెల్ కార్యదర్శి పాయం రామరావు, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు(హాస్పటల్ చైర్మన్) బీరక సూర్య ప్రకాష్ రావు, శ్రీరామగిరి దేవస్థాన చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, మైనార్టీ సెల్ కార్యదర్శి పులి సాహెబ్, మామిడి రాజు, బొర్రా నరసింహారావు, వద్దాణపు సత్యనారా..యణ, ముత్యాలరావు, కోట్ల వాసుదేవరావు, జల బాబు, నరేష్ పాల్గొన్నారు.

హౌసింగ్ శాఖలో బదిలీలు వెంటనే చేపట్టాలి

మండల వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు

విశాలాంధ్ర -హుకుంపేట: జిల్లావ్యాప్తంగా హౌసింగ్ శాఖలో ఉద్యోగుల బదిలీలను వెంటనే చేపట్టాలని స్థానిక మండల వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు డిమాండ్ చేశారు శనివారం ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ ఆ శాఖలో సుమారు 10 నుంచి 15 ఏళ్లు దాటి కొంతమంది మండల స్థాయి నుంచి జిల్లా వరకు బదిలీలు కాకుండా ఒకే చోట పాతుకుపోయి ఉన్నారన్నారు. దీంతో ఒకే దగ్గర విధులు నిర్వహిం చడం వల్ల స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో పరిచయాలు ఏర్పాటు చేసుకుని పలు అవినీతి అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే హౌసింగ్ బిల్లులు చెల్లింపుల్లో లబ్ధిదారుల నుంచి హౌసింగ్ సిబ్బంది కొంతమంది చేతివాటం ప్రదర్శిస్తు న్నట్లు, లబ్ధిదారుల గుర్తింపులు కూడా అవకతవకలు జరిగినట్లు గిరిజనుల నుంచి ఆరోపణలు వస్తున్నా యన్నారు. ఈ విధమైన ఆరోపణల వల్ల హౌసింగ్ శాఖ పూర్తిగా చెడు అయ్యే అవకా శం ఉందన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న అధికారులే ఉండటం వల్ల ప్రమోషన్లు మీద వారే ఉన్నత పదవులు చేపడుతూ స్థానికంగా పాతుకు పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు ప్రక్రియ లో భాగంగానే తక్షణమే హౌసింగ్ శాఖలో కూడా బదిలీలు ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఆయన కోరారు.

సప్లమెంటరీ పరీక్షల్లో అందరూ పాస్

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ శంకరరావు వెల్లడించారు. ఆయన స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ ఏడాది ప్రథమ ద్వితీయ సంవత్సరంలో తెప్పిన విద్యార్థిని విద్యార్థులు 17 మంది సప్లిమెంటరీ పరీక్షలు రాయగా పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ శంకర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చరర్ శ్రీనివాస్ తదితర కళాశాల అధ్యాపకులు పాల్గన్నారు.

విద్యాశాఖమంత్రి లోకేష్ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సంధ్యారాణి

విప్, ఎమ్మెల్యేలులు, కలెక్టర్, ఎస్పీ తదితర అధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు సోమవారం రానున్నదృష్ట్యా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష , మంత్రి లోకేష్ టీం సభ్యులు రవి, జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత,పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏఎస్పీ అంకిత సురాన ఏర్పాట్లను పరిశీలించారు. పార్వతీపురం పట్టణంలోని ఒక ప్రైవేట్ కన్వెన్షన్ హాలులో మంత్రి నారా లోకేష్ అధికారిక సమావేశం నిర్వహించనున్నారు. పార్వతీపురం పట్టణంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారకార్యక్రమం,విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను, వసతులు పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలోసర్వశిక్ష అభియాన్ ఏపీసీ తేజేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరులు తదితరులతోపాటు నాలుగు నియోజకవర్గాల క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

జూలై 9న దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు జయప్రదం చేయాలి : సిటూ

విశాలాంధ్ర -హుకుంపేట: జూలై 9 న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె ను కార్మి కులు హాజరై జయప్రదం చేయాలనీ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. శనివారం సిఐటియు కార్యాలయం లో మండ ల కమిటీసమావేశమయ్యారు.ఈ సందర్భం గా సిఐటియు మండల నాయకులు, వైస్ ఎంపీపీ సూడి పల్లి కొండలరావు, సీఐటీయూ జిల్లా నాయకురాలు సొంటేన హైమావతి మాట్లాడుతూ భారత దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజ నాల కోసం కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం, ఉద్యోగులు, కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్ తెచ్చారని వారు అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,సీపీఎస్ రద్దు చేయాలనీ, విశాఖ స్టీల్ ప్లాంట్ ,బీఎస్ఎన్ ఎల్, పోర్టు,ఎల్ ఐ సీ,వంటి ప్రభుత్వ రంగ కంపెనీలు ప్రైవేటు పరంగా చేయొద్దని వారు కోరారు. కాంట్రా క్టు,ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి,పర్మినెంట్ చేయాలనీ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జూలై 9 బుధవారం నాడు జరుగుతున్న ఈ సమ్మెలో అంగన్ వాడీ,ఆశ,మిడ్ మీల్స్,సానిటరీ వర్కర్స్,హాస్టల్ వర్కర్స్, పంచాయితీ వర్కర్స్, లైజన్ వర్కర్స్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్, ఆటో,జీపు డ్రైవర్లు, విద్యుత్ శాఖ లైన్ మెన్ లు,తదితరులు పాల్గొని విజయ వంతం చేయాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమంలో మిడ్మీల్స్ యూనియన్ అధ్యక్షురాలు, సానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు, వంతాల స్వప్న, సావిత్రి, సొమ్రన్న, మొత్తి, స్వాతి కొండలరావు, వరలక్ష్మి, శ్రీకాంత్, అర్జున్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు జిల్లాలో స్వాగతం పలుకుతున్న సమస్యలు

- పారాది నుండి పాతబొబ్బిలి వరకు రోడ్డును నిర్మించే చర్యలు చేపట్టండి
- సీతానగరం, పారాది,మానాపురం రహదారి వంతెనలను పూర్తిచేయించండి
-జంఝావతి సమస్యను పరిష్కరించండి -ఏనుగుల సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈనెల 4నాటికి ఏడాదిగడవడం, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా యువగలం సమావేశానికి గతఏడాది విచ్చేసి పార్టీనిగెలిపించడంలో అత్యంత కృషి చేయడంతో పాటు రెడ్ బుక్ ప్రకటనతో రాష్ట్ర, దేశస్థాయిలో అందరిని ఆకర్షించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారంనాడు పార్వతీపురం నియోజకవర్గంలో జరగనున్న తెలుగుదేశంపార్టీ అంతర్గత సమావేశానికి, పార్వతీపురం మన్యం జిల్లాలో మూడేళ్లుగా 10వ తరగతి ఫలితాలలో మొదటి స్థానాన్ని చేజిక్కించుకోవడంలో హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా అభినందనలు తెలియజేయడానికి విచ్చేయుచున్నారు. ఈసందర్భంగా జిల్లాలోఇంచార్జి అధికారుల సమస్యలపై, నియోజకవర్గ సమస్యలపై, ఉమ్మడి జిల్లా సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తర్వాత అత్యంత కీలకమైన వ్యక్తిగా, యువతకు మార్గదర్శకముగా, ఇటీవల జరిగిన మహానాడులో పార్టీ బలోపేతానికి ఆరుసూత్రాలు ప్రకటించినవ్యక్తిగా, యువత కోసం పథకాలు ఏర్పాటు చేస్తున్నవ్యక్తిగా, యువగలం సృష్టికర్త, కీలకమైన మంత్రిగా నారా లోకేష్ పార్వతీపురం మన్యం జిల్లాకు రానున్న నేపథ్యంలో అటు జిల్లాయంత్రాంగం, ఇటు జిల్లాలోని మంత్రి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి,శాసనసభ్యులు విజయ్ చంద్ర, నిమ్మక జయకృష, నాయకులు అంతా కలిసికట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. మంత్రి పర్యటనను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం లేనప్పటికీ జాతీయస్థాయిలో కీలకమైన పార్టీపదవిని, ముఖ్యమంత్రి తనయునిగా , కీలకమైన మంత్రిగా నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో ఆధ్యాంతం ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతం జరిగేందుకు పర్యవేక్షణ చేయడంలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా గతమూడేళ్లుగా పదో తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానాన్ని సాధించి హ్యాట్రిక్ పొందడంతో జిల్లాలోని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి చేతుల మీదుగా సోమవారం నాడు సత్కరించనున్నారు. ఇంటర్మీడియట్ లో కూడా అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని మంత్రి చేతుల మీదుగా సత్కరించనున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వెనుకబడిన జిల్లాగా రాష్ట్రస్థాయిలో పిలవబడుతున్న సమయంలో ఇక్కడ ఫలితాలలో మాత్రం మంచి స్థానాన్ని సాధిస్తున్న సంగతి తెలుసుకుని మంత్రి సమీక్ష చేయడానికి రావడం ఆనందకరమైనప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లాలో కీలకమైన విద్యాశాఖకు రెగ్యులర్ అధికారులు లేకపోవడం శోషనీయం. జిల్లాకు రెగ్యులర్ డీఈఓ, రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు లేరు. ఇంచార్జిల ద్వారా నడుస్తుంది. శనివారంనాడు మంత్రి నారా లోకేష్ పర్యటన జిల్లాలో జరగనున్న నేపథ్యంలో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు బోనెల విజయ్ చంద్ర, నిమ్మక జయకృష జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లాలోని అధికారులు వచ్చినసమయంలో సంబంధిత ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడం గమనార్హం. విద్యాశాఖ మంత్రి రెండు రోజుల్లో జిల్లాకు రానున్న నేపథ్యంలో జరిగే సమీక్షకు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి హాజరుకాకపోవడం సర్వత్ర చర్చించుకోవడం గమనార్హం. మంత్రిగారు! పార్వతీపురం మన్యం జిల్లాలో ఖాళీగా ఉన్న జిల్లా అధికారుల పోస్టులు గూర్చి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలో అత్యంత కీలకమైన పార్వతీపురం సీతంపేట ఐటిడిఏలు ఇంచార్జి అధికారుల చేతుల్లో నడుస్తున్నాయి. దీంతోపాటు డీఈవో, డిఐఈఓ పోస్టులు కూడా ఇంచార్జి అధికారుల పాలనలో నడుస్తున్నాయి. పోలీస్ శాఖలో జిల్లాలో అదనపు ఎస్పీ పోస్టు కూడా ఐదు నెలలుగా ఖాళీగా ఉంది. ఐసిడిఎస్ పిడి, ఆర్డబ్ల్యూఎస్, మత్స్యశాఖ, టూరిజం,ఇంజనీరింగ్,ఇరిగేషన్, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి, ఐటిడిఏలలో కీలకమైన పోస్టులు ఇలా చాలా పోస్టులు ఇన్చార్జిలతో నడవడమేగాక జిల్లాలో తహశీల్దార్లు కూడా ఇంచార్జిల పోస్టులలో నడుస్తున్నారు. మంత్రి నారా లోకేష్ రానున్న నేపథ్యంలో వెనుకబడిన పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్చార్జిల పరిపాలనకు స్వస్తి పలకాలని, రెగ్యులర్ అధికారులను నియామకంలో దృష్టి సారించి జిల్లాను ప్రగతి పదములో నడిపించడానికి దృష్టి సారించాలని జిల్లా ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతోపాటు జిల్లాలో కీలకమైన సమస్యలను కూడా పరిష్కారం చేయాలని, ఒడిస్సా ప్రభుత్వంతో చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జంఝావతి సమస్యను పరిష్కారం చేసి సాగునీరు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు. మంత్రి లోకేష్ విశాఖపట్నం నుండి పార్వతీపురం రోడ్డు మార్గాన వస్తున్నట్లు శనివారానికి అధికార యంత్రాంగానికి సమాచారం రావడంతో విజయనగరంజిల్లాలో బొబ్బిలి నియోజకవర్గంలోని పారాది నుండి పాత బొబ్బిలి వరకు ప్రధాన రాష్ట్రీయ రహదారి పనులు చేస్తే ఉమ్మడి జిల్లా ప్రజలతో పాటు ఒరిస్సా రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రజలు మంత్రిని మెచ్చుకోవడం ఖాయం. అందరూ నిత్యము విశాఖపట్నం రోడ్డు మార్గం నుండి వెళ్తున్న సమయంలో పడుతున్న ఇబ్బందులు అంతా అంతా కాదు. విజయనగరం విశాఖపట్నం వెళ్లే ప్రతిఒక్కరు ప్రభుత్వాన్ని, బొబ్బిలి ఎమ్మెల్యేను తిట్టుకోవడం పరిపాటైనది. నడిచి వెళ్లాలన్న,ద్విచక్ర వాహనంపైన వెళ్లాలన్న, ఆటోలో వెళ్లాలన్న, కారులో వెళ్ళాలన్న, బస్సులో వెళ్లాలన్న బొబ్బిలి నియోజకవర్గం లోని పారాది నుండి పాత బొబ్బిలి వరకు నరకాన్ని చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్ని వర్గాల వారు చీదరించుకుంటున్నారు. దీంతోపాటు మానాపురంవద్ద, సీతానగరం వద్ద, పారాది వద్ద వంతెనలను కూడా సకాలంలో అందుబాటులోకి తెచ్చే చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో గత తొమ్మిదేళ్లుగా రైతాంగం, అన్ని వర్గాల ప్రజలు ఏనుగుల గుంపుతో పడుతున్న ఇబ్బందులను గమనించి వాటిని శాశ్వతముగా పంపే చర్యలు కూడా చేపట్టాలని జిల్లాలోని ప్రజానీకం మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేస్తుంది.దీనిపై సమీక్ష జరిపి కుంకి ఏనుగులను త్వరితగతిన తెప్పించడంలో తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.దీంతోపాటు విద్యాశాఖలో ప్రస్తుతం జరుగుతున్న బదిలీలలో లోటుపాట్లను కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆన్లైన్ అని చెప్పి మాన్యువల్ గా బదిలీచేయడం, మ్యాన్యువల్ గా బదిలీచేస్తామని చెప్పి వెబ్ కౌన్సిలింగ్ అని ఉపాధ్యాయులను గందరగోళం చేస్తున్న ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులపై ఆయన సమీక్ష చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బదిలీల్లో మిగులు ఉపాధ్యాయుల ప్లేస్మెంట్ కోసం కూడా తగు ఆదేశాలు,సూచనలు జారీచేయాలి. నేటిసమాజంలో అత్యంత కీలకమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారికి ఎటువంటి ఆటంకాలు ఏర్పడితే జరిగే పరిణామాలు ఏమిటో అందరికీ తెలిసిందే. అటువంటి ఉపాధ్యాయలోకంలో జరుగుతున్న బదిలీలలో జరుగుతున్న మతలబులను సమీక్షించి పారదర్శకంగా జరిగేలా చూడాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. దీంతోపాటు జిల్లాలో రెగ్యులర్ విద్యాశాఖ అధికారులను నియమించాలని కూడా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్షతగాత్రుని వైద్యానికి 2.5 లక్షల సాయం

విశాలాంధ్ర-కూనవరం: కూనవరం మండలం చూచిరేవులగూడెం గ్రామా నికి చెందిన సోడే రామకృష్ణకు ఆక్సిడెంట్ లో వెన్నుపూసకు రెండు చోట్ల తీవ్రమైన గాయాలతో పాటు ప్రక్కటెముకలకు గాయాలయ్యాయి.ఈ విష యాన్ని అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ రాష్ట్ర మానవవనరులు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా లోకేష్ వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ ఓసీ ఇవ్వడం జరిగింది.పేద కుటుంబాల్లో ఏదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించే నాయకత్వం ఉండటం, అంత మొత్తంలో ఆర్థిక సహాయం అందించే ప్రభుత్వం ఉండటం తమ అదృష్టమని బాధిత కుటుంబ సభ్యులు నారా లోకేష్ కు గడేసుల రంజిత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలి

విశాలాంధ్ర-సాలూరు: దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహక చర్యలలో భాగంగా సాలూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యోగా అభ్యాసానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. "మన దైనందిన జీవనశైలిలో యోగా భాగమైనప్పుడే శారీరకంగా, మానసికంగా ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుంది" అన్నారు. యోగా మన ఆరోగ్యానికి మెరుగైన మార్గమని, జూన్ 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నంలో జరుపుకోవడం తెలుగు ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఆ వేడుకల్ల ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం జరుగుతుందని మంత్రి తెలిపారు. యోగ భారతీయ ప్రాచీన సంప్రదాయం అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని అందుకు యోగ సాధన గొప్ప ఫలితాలు ఇస్తుందనడంలో సందేహం లేదని అన్నారు. యోగ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, ఒత్తిడిని జయించుటకు గొప్ప సాధనమని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సాలూరు మున్సిపల్ కమిషనర్ కృష్ణా రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

డాక్టరేట్ అందుకున్న హెచ్ఆర్సీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ వర్మ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మానవ హక్కుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నటువంటి లక్ష్మీ వర్మ కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వందే భారత్ అమర్ రహే వీర జవాన్ స్మారక అవార్డు ఫంక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది హెచ్ఆర్సీ జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు చేతుల మీదుగా హెచ్ఆర్సీలో విశేష సేవలు అందిస్తున్న 60 మందికి సన్మానం తో పాటు జ్ఞాపకలను ప్రధానం చేశారు .ఇందులో భాగంగా మండలానికి చెందిన ఎస్ లక్ష్మీ వర్మ యొక్క సేవలను గుర్తించి డాక్టరేట్ ను ప్రధానం చేయడం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తున్నానని, తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడంతో మరింత బాధ్యతలు పెరిగాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఐదుగురు విద్యార్థులు సైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక

విశాలాంధ్ర - సీతంపేట: మండలం పులిపుట్టి భారతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ఐదుగురు రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపిక చేసిన నేపథ్యంలో భారతి ఇంటర్నేషనల్ స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావటం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ సంకూరి, డైరెక్టర్ పెంటయ్య విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

గెడ్డలు, వాగులు ఆక్రమణతో రైతుల ఆందోళన



విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: మండలంలోని అనేక చిన్న చిన్న వాగులు, గేడ్డలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కొందరు భూస్వాములు ఈ ప్రాంతానికి వలస వచ్చి గిరిజనుల, రైతుల భూములను కొనుగోలు చేసి జీవన సాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా పొలాలు కానుకొని ఉన్న వాగులను, గడ్డలను ఇష్టానుసారంగా ఆక్రమించుకొని హద్దులు నిర్ణయించే స్తున్నారు. దీని మూలంగా దిగునున్న చెరువులకు సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా సంఘం వలస పంచాయతీ తో పాటు డోకిసీల గోచక్క డీకే పట్నం తదితర పంచాయతీ పరిధిలో ఈ ఆక్రమణల పర్వం కొనసాగుతుంది. చిన్న చిన్న వాగులు ,గడ్డలను ఆక్రమించుకుంటున్న రెవిన్యూ యంత్రాంగం వాటిపై దృష్టి సారించకపోవడం విచారకరం. రావికోన పంచాయతీ పరిధిలోని సత్తీరుగడ్డ ఆక్రమణకు గురైందని, గతంలో గడ్డ ప్రవహించే వెడల్పు కన్నా పూర్తిగా కాలువ మాదిరిగా తయారు చేశారని ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్తేరు గేడ్డ రంగాలగూడ కొండ పరివాహక ప్రాంతాల నుంచి ప్రవహించి అనేక చెరువులను కలుపుకొని వస్తుందని దీన్ని ఆక్రమించుకోవడం మూలంగా నీటి ప్రవాహం తగ్గి చెరువులకు నీరు వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు సర్వే జరిపి ఆక్రమణకు గురైన గెడ్డను పరిరక్షించాలని కోరుతున్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి

విశాలాంధ్ర -పాచిపెంట : రైతు శ్రేయస్సు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతు శ్రేష్య కోరి రాయితీపై పశువులు దాన అందజేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు మండల కేంద్రమైన పార్టీల శనివారం పాలువురు రైతులకు పశువులు దానానందు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు పశువులు సాలలు పశువులు దానా పశుగ్రాసం వంటి వాటిని ప్రవేశపెట్టి రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నార నడానికి ఉదాహరణ అని అన్నారు. ఏ ప్రభుత్వం చేపట్టలేని గోసాలలను పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా అందజేసి రైతులు కళ్ళల్లో ఆనందం చూసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనిని అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట పశు వైద్య కేంద్రం ప్రభుత్వ పశు వైద్యశాల వద్ద రైతులకు పశువుల దాన పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెపు యుగంధర్ , టిడిపి నాయకులు పాల్గొని రైతులకు దాన పంపిణీ చేయడం జరిగింది.

జామియా మసీదు లో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు



విశాలాంధ్ర-కురుపాం: స్థానిక జామియా మసీదులో బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం ఇమామ్ (మత గురువు) దిల్ మహ్మద్ ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ బక్రీద్ పండుగ అల్లా ఆజ్ఞ మేరకు తన కన్న కొడుకునే త్యాగం చేయడానికి సిద్ధమైన దైవ దూత మహమ్మద్ ప్రవక్త త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండగ జరుపుకుంటారన్నారు. త్యాగం, దానం, సోదరభావం, భక్తి ఈ పండగ ముఖ్యోద్దేశ్యమని అన్నారు. నమాజ్ అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రత్యేక ప్రార్ధనలో కురుపాం ముస్లిం సోదరులతో పాటు చినమేరంగి, గుమ్మలక్ష్మీపురం ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

అక్షర బ్రహ్మ యువ నిర్మాణ సేవా సంఘం 11వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం నవు గూడ గ్రామంలో అక్షర బ్రహ్మ వార్షికోత్సవ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది అని కే కామేశ్వరరావు మరియు అక్షర బ్రహ్మ డైరెక్టర్ ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి మరియు ఒరిస్సా రాష్ట్రం నుంచి పలు గ్రామాల నుంచి సుమారు 2000 మంది హాజరయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరువయ్య, అద్దాయి, బాబు, ఏరియా కోఆర్డినేటర్స్ సంఘం పెద్దలు కార్యదర్శులు పూజా గురువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలి

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్అన్నారు. శనివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా డ్రైవ్ ను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంచి పారిశుద్ధ్య పరిస్థితులు ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ జరగాలని వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. వ్యక్తిగతంగాను, గృహపరంగానూ పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉండాలని తద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. నీటి నిలువకు అవకాశం లేకుండా ఖాళీ కొబ్బరి బోండాలు, సీసాలు, టైర్లు, పాత్రలు తదితర పరికరాలపై దృష్టి సారించి అవి ఎక్కడ లేకుండా చూడాలన్నారు. జూన్ నెలలోనే పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టడం వలన రానున్న నెలలో సులభతరం అవుతుందని చెప్పారు. మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం, ఇతర దోమల నివారణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. గ్రామాల దగ్గరలో ఉండే నీటి వనరులలో గంభూజియా చేపలను వదలడం వలన లార్వా నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ, బయట దోమల నివారణగా స్ప్రేయింగ్ జరగాలని ఆయన ఆదేశించారు. దోమ తెరల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. పురపాలక సంఘాల్లో కూడా పెద్ద ఎత్తున శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కాలువలలో పూడికలు తీయాలని, మురుగునీరు ఎక్కడ నిలువ లేకుండా చూడాలన్నారు.

నవధాన్య సాగు- భూసారం బాగు

వ్యవసాయాధికారి తిరుపతిరావు



విశాలాంధ్ర-పాచిపెంట : నవధాన్యాలను సాగు చేసి 30 లేదా 40 రోజుల తర్వాత కలియ దున్నడం ద్వారా భూసారం ఎంతో మెరుగు పడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. ఆజూరు మరియు కంకణపల్లి గ్రామాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగమణి మరియు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో నవధాన్యాల సాగుపై శనివారం ఏర్పాటు చేసిన గిరిజన రైతుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడరు. నవధాన్యాలు ఒక కొత్త శాస్త్రీయ విధానం అని వీటిని కలియ దున్నడం ద్వారా భూసారాన్ని ఎంతో మెరుగుపరుచుకోవచ్చని గిరిజన రైతులు ముఖ్యంగా వరి పంటను కేవలం తమ ఇంటి అవసరాల కోసమే వినియోగిస్తారని కాబట్టి నవధాన్యాలు సాగు చేసి కలియదున్ని అనంతరం వరి పంటను నాటడం ద్వారా రసాయన ఎరువులు మరియు పురుగుమందులు వినియోగించకుండానే నాణ్యమైన పంట పండుతుందని కాబట్టి గిరిజన రైతులందరూ నవధాన్యాలను సాగు చేసుకోవాలని సూచించారు జీడి మామిడి తోటల దిగుబడికి నవధాన్యాలను కలియదున్నాలని తెలిపారు నవధాన్యాలు పశువుల మేతగా పనికి వస్తాయని పొలలో వెన్న శాతం పెరుగుతుందని అంతేకాక 15 నుండి 20 రకాల వేరు వ్యవస్థలు భూమిలోనికి చేరడం వలన కొన్ని కోట్ల జీవ వైవిధ్యం వేర్ల చుట్టూ చేరి అత్యంత విలువైన పోషకాలను పంటకు అందిస్తా యని ఇది ఒక కొత్త శాస్త్రీయ విధానమని తెలిపారు అలాగే కొర్ర మరియు చోడి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని 90% రాయితీపై గిరిజన రైతుల కు అందిస్తున్నామని ఉన్నారు. రాగులు కిలో 49 రూపాయలకు పైగా మద్దతు ధర లభిస్తుందని కాబట్టి చిరుధాన్యాల విస్తీర్ణాన్ని పెంచాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య యల్ వన్ కొండేటి విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలనలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం శుభ పరిపాలనకు ఏడాది ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో పాలకొండ నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాలు పాలకొండ, సీతంపేట, వీరఘట్టం భామిని, ఎన్నో అభివృద్ధి పనులను ఏడాది కాలంలో చేసి మారుమూల ప్రాంతాలతో పాటు మైదాన ప్రాంతాల్లో రహదారులు, పాఠశాల భవనాలు మరియు కాంపౌండ్ వాల్స్, వివిధ ఆస్పత్రులు అభివృద్ధి పనులు త్రాగునీరు పథకాలు, గోశాలలు,పంచాయతీ భవనాలు అభివృద్ధి పనులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం అరాచక పాలనకు ముగింపు వచ్చి సుపరిపాలన ప్రారంభమై ఏడాది పూర్తైన సందర్భంగా, రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వం గురించి హర్షం వ్యక్తం చేస్తూ కొనియాడుతున్నారు. ఈ శుభ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు చేరువ కావడం జరుగుతుంది అన్నారు.ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం మంచి పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నది. పాలకొండ నియోజకవర్గానికి నిధులు, అభివృద్ధి పనులు తీసుకువచ్చేందుకు నేను ఎప్పుడూ ముందుంటాను అని ఎమ్మెల్యే తెలిపారు .ముఖ్యమంత్రి మరియుఉపముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాలతో ప్రజలకు సేవ చేయడం మా ధ్యేయం." అని పేర్కొన్నారు.

సీలేరు నదిలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర-మోతుగూడెం: అల్లూరి జిల్లా, చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో విహారయాత్రలో విషాదం నెలకొంది. పర్యటకులు విహారయాత్ర కోసం దేవరపల్లి గ్రామం నుండి సుమారు 30 మంది మోతుగూడెం సీలేరు నది వద్దకు వచ్చారు. అందులో ఐదుగురు స్నానం చేసేందుకు సిలేరు నదిలో దిగారు.నదిలో నీరు తక్కువ ఉండడంతో నది మధ్యలోకి వెళ్లారు, ఒక్కసారిగా నీటి ప్రవాహం ఎక్కువ అవడంతో నదిలో కొట్టుకుపోయి నది మధ్యలో రాళ్లను పట్టుకొని ఆగారు. సమాచారం అందుకున్న మోతుగూడెం ఎస్సై ఎస్ కే. సాదిక్ ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు స్థానికుల సహాయంతో నలుగురిని తాళ్లతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు . అభిలాష్ (18) అనే పర్యటకుడు కొట్టుకుపోయాడు. అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

9న నియోజక వర్గం విజన్ యాక్షన్ ప్లాన్

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర -పార్వతీపురం: నియోజక వర్గం విజన్ యాక్షన్ ప్లాన్ విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా విజన్ ఆక్షన్ ప్లాన్ విడుదలను సోమవారం చేపట్టనున్నారని అనంతరం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. స్థానిక కార్యక్రమాలకు అవసరమయ్యే ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. సంబంధిత శాసనసభ్యులను ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ తేజేశ్వరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి లోకేష్ కార్యక్రమానికి ముగ్గురు నిడగల్లు విద్యార్థులు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు పొందిన బోగి హాసినీ, కేతల ప్రవీణ్, రాయిపల్లి ప్రజ్ఞలు షైనింగ్ స్టార్ స్టూడెంట్ గా సెలెక్ట్ అయి సోమవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యక్రమానికి ఎంపికైనట్లు హెచ్ ఎం ఎస్ ఎల్ పాత్రుడు తెలిపారు. ఈముగ్గురు విద్యార్థులకు సోమవారం నాడు పార్వతీపురంలో విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా 20 వేలు క్యాష్ ప్రైజ్, మరియు సర్టిఫికెట్ , అభినం దనలు అందజేయడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు, సిబ్బంది మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

నారా లోకేష్ బహిరంగ స్థల ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సంధ్యారాణి, విప్, ఎమ్మెల్యేలు, ఎస్పీలు

విశాలాంధ్ర-పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారంనాడు పార్వతీపురం నియోజకవర్గం క్రియాశీలక టీడిపి నేతలతో, కార్యకర్తలతో నిర్వహించిన బహిరంగ స్థల ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష , మంత్రి లోకేష్ టీం సభ్యులురవి, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిలు పరిశీలించారు. పార్వతీపురం మండలంలోని వెంకంపేటబిచినబొండపల్లి గ్రామాలమధ్య ఖాళీ స్థలంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. దీంతో అక్కడ జరుగుతున్న ఏర్పాటులను మంత్రి , ఎమ్మెల్యేలు, అధికారులు సందర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా మంత్రి హెూదాలో వస్తున్న నారా లోకేష్ పర్యటన విజయవంతం చేయడంలో అంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాటు,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను మంత్రి లోకేష్ టీం సభ్యులు రవితో చర్చించారు. పార్వతీపురం నియోజకవర్గంలో అత్యంత కీలకమైన సుమారు 700 మందితో మంత్రి లోకేష్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. వారందరికీ పార్టీ కార్యాలయం నుంచి ఫోన్లో ద్వారా సందేశాలు వస్తున్నట్లు తెలిపారు. సోమవారం మూడు గంటల నుండి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మంత్రి పర్యటన విశాఖపట్నం నుండి రోడ్డు మార్గం ద్వారా వస్తారా, నేరుగా పార్వతీపురం హెలికాప్టర్ ద్వారా వస్తారాఅన్నది ఆదివారం ఉదయం నాటికి తెలుస్తుందన్నారు. పార్టీ కార్యక్రమానికి విచ్చేయుచున్న మొదటిసారి జిల్లాకి వస్తున్న మంత్రి లోకేష్ రావడం ఎంతో ఆనందదాయకమని, ఆయన పర్యటన విజయవంతం చేయడంలో అందరూ ప్రత్యేక తీసుకోవాలని మంత్రి సంధ్యారాణి, విప్ జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృషలు పిలుపునిచ్చారు. ఉదయం అధికారకార్యక్రమం, రెండో పూట

పార్టీ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు అందరూ కలిసికట్టుగా మంత్రి లోకేష్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన, సీఐ గోవిందరావు, రూరల్ ఎస్ఐ సంతోషి కుమారి, పట్టణ ఎస్సై జగదీశ్వరరావు, నాలుగు నియోజకవర్గాల టీడిపి క్రియాశీలకనేతలు పాల్గొన్నారు.

డిసిహెచ్ఎస్ ను కలిసిన అమ్మా సేవా సమితి సభ్యులు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో గతనాలుగేళ్లుగా నిరంతరము అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అమ్మా సేవాసమితి సభ్యులు ఇటీవల కొత్తగా విచ్చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణరావును మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో రోగుల బంధువులకు ,పేదవాళ్లకు నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు గంటేడ సోమేశ్వరరావు, చిన్నము నాయుడులు, సభ్యులు బడే శ్రీరాములు, బల్ల అడవినాయుడు, శ్రీరామ్మూర్తి నాయుడు, దాలినాయుడు, శీలంకి త్రినాథ రావు, పి చిన్నమునాయుడు, జి అప్పలరాజు, ఏ సర్వేశ్వరరావు, బి సత్యనారాయణ, డి గణపతి రావు, బి గౌరినాయుడు, పైడిరాజు, జగన్నాథం నాయుడు, త్రినాధ రావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.శుక్రవారంం గంటేడ కిరణ్కుమార్ లావణ్య పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎమ్మెల్యే విజయ్చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారంనాడు పార్వతీపురం మన్యం జిల్లాలో అధికారిక కార్యక్రమానికి, పార్వతీపురం నియోజకవర్గ టిడిపి క్యాడర్ తో సమావేశం నిర్వహణకు మొదటిసారి మంత్రి హెూదాలో వస్తున్నందున ఆయన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత వరుసగా మూడేళ్లు పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా పదో తరగతి ఇంటర్మీడియట్ లలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సత్కారంతోపాటు వారికి నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పూట ఈఅధికారిక కార్యక్రమం పార్వతీపురం లోని ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో జరుగుతుందన్నారు. రెండో పూట మూడు గంటల నుండి ఏడు గంటల వరకు పార్వతీపురం నియోజకవర్గ టిడిపి క్రియాశీలక నేతలతో సమావేశంను చిన బొండపల్లి గ్రామానికి దగ్గరలో ఖాళీ స్థలంలో నిర్వహించి సమీక్ష చేస్తారని తెలిపారు. రెండు కార్యక్రమాలను అంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు యువగళంపేరిట గతఏడాది వెంకంపేటబి చినబొండపల్లి మధ్య నిర్వహించిన సమావేశంలో ఆయన ఇచ్చిన ప్రసంగం తో పార్వతీపురం నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా తాను విజయదంకా సాధించడంతోపాటు, అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు.నేడు మరల రాష్ట్ర విద్యాశాఖమంత్రి హెూదాలో నారా లోకేష్ విచ్చేసి నియోజకవర్గ టిడిపి క్యాడర్ కు దిశాదశ చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు నియోజకవర్గంలోని టిడిపి కీలక నేతలు పాల్గొన్నారు.

అమరావతి రాజధాని మహిళలను కించపరచటం వైసీపీ దిగజారుడు తనానికి పరాకాష్ట

నారీశక్తి అవార్డ్ గ్రహీత టీడీపీ ఇంచార్జ్ భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: అమరావతిపై సాక్షి టీవీలో ప్రసారమైన జర్నలిస్టుల వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయి. వైసీపీ నేతలు, సాక్షి మీడియా పెద్దలు ఇవాళ సిగ్గుతో తలదించుకోవాలి. అమరావతి ఉద్యమం చేసిన మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో సాక్షి చేస్తున్న విష ప్రచారం.. వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట.మహిళలపై సాక్షి డిబేట్లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి మనుషులు నీచపు వ్యాఖ్యలు చేశారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర మహిళల వ్యక్తిత్వంపై దాడేదేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించవరుస్తూ, మాట్లాడుతున్న వైసీపీ ఉన్మాదులు తక్షణమే బుద్ధి మార్చుకోవాలి. మహిళలకు క్షమాపణలు చెప్పాలి. అమరావతి మహిళా ఉద్యమ నేతలను వేశ్యలు అని అంటున్న సాక్షి జర్నలిస్టుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.